# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 485 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్,శుక్రవారం.10.10.2025 పేజీలు :6 వెల : రూ.4



**రిపోర్టర్లు కావలెను**

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

**నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి**


# మూగబోయిన మంత్రుల మౌనమా..?

## గాంధీ ఆసుపత్రి దయనీయ వ్యవస్థకు అంగీకారమా..?








**వరంగల్ జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ అక్టోబర్ 9:**

వరంగల్ జిల్లా ం రెండవ రాజధానిగా పేరొందిన నేల, కానీ ప్రజా సేవల్లో శూన్యమైపోయిన గాంధీ ఆసుపత్రి పరిస్థితి ప్రజల మనసుల్ని కుదిపేస్తోంది.

పేరుకే ఇద్దరు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో, ప్రాణాలు పోతున్నా చలనం లేని పాలకులు ం ఇది మౌనమా? లేక నిర్లక్ష్యానికి ముద్ర వేస్తున్న అంగీకారమా?

"పేరు గాంధీది – రోగుల సేవలు గాలికి:

మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్ ం పేరు పవిత్రమైనది, కానీ పరిస్థితి పాడైనది. పేషెంట్ గదుల్లో ఆశ కరువైపోయింది, ఎమర్జెన్సీ వార్డుల్లో వైద్యులు కనిపించడమే కష్టం. రోగులు బాధతో తల్లడిల్లుతుంటే, సిబ్బంది చేతుల్లో అలసత్వం, అధికారుల కళ్లల్లో నిర్లక్ష్యం.

ప్రభుత్వం మాత్రం "సర్వం కుశలం" అన్నట్లు చేతులు మడచుకొని మౌనంగా చూస్తోంది. ప్రాణాలు పోతున్నా ం ప్రాధాన్యత లేదు, పేదలు చస్తున్నా ం చలనం లేదు.

"ప్రజల ప్రాణాలు గాలిలో, మంత్రుల హస్తాల్లో సంపదలు"

వరంగల్ జిల్లాలో ఇద్దరు మంత్రులు ం సీతక్క, కొండ సురేఖ ప్రతిరోజూ ప్రజలతో దగ్గరగా ఉన్నామని చెప్పుకుంటారు, కానీ గాంధీ ఆసుపత్రి గేట్ల దగ్గర వినిపించే రోదనలు వినిపించడం లేదా?

"సేవే మతం" అన్న గాంధీ ఆత్మ ఈ దవాఖాన గోడల వెనుక కేకలు వేస్తోంది. రోగులు చెబుతున్నారు ం

"ఇక్కడికి వస్తే ప్రాణం పోతుంది, ప్రైవేట్‌కి వెళ్తే అప్పులు వస్తాయి.
ప్రభుత్వం ఉందని అనిపించడం లేదు, గుండెల్లో గాలి మాత్రమే ఉంది."

"దవాఖాన కాదు ం దుఃఖఖాన"

అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులు
సమయానికి చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారు.
పేదలు తమ ఇళ్లు అమ్ముకొని, అప్పులు చేసి,
ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందాల్సిన పరిస్థితి.
బతికి బట్టకట్టినవాళ్లు చెబుతున్నారు .
"గాంధీ ఆసుపత్రికి వెళ్ళొద్దు గురూ – ప్రాణం
కాపాడుకోవాలంటే ప్రైవేట్‌కెళ్ళు."

ప్రజల మండిపాటు

అటెండర్లు, బాధితులు, స్థానికులు మండిపడుతున్నారు "ఇంతమంది
మంత్రులు ఉన్నా, ఈ దయనీయ దృశ్యం ఎందుకు?"
"ప్రభుత్వం కేవలం కుర్చీలను కాపాడుకుంటుందే తప్ప, ప్రాణాలను
కాపాడడం లేదు."

ప్రజల నోటి మాట

"వరంగల్‌కు రెండవ రాజధాని అనే గౌరవం ఉంది,
కానీ గాంధీ ఆసుపత్రికి రెండో స్థానమూ లేదు."

"ఆరోగ్య హామీలు కాగితాల్లో, బాధలు నేల మీద"

ప్రతీ ప్రభుత్వం గాంధీ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని చెబుతుంది.
కానీ ఆ వాగ్దానాలు బడ్జెట్ పేజీల్లోనే మిగిలిపోతున్నాయి.
అసలు మైదానంలో మాత్రం పేద రోగుల కేకలు మిన్నంటుతున్నాయి.
మహాత్మా గాంధీ పేరు పెట్టుకున్న ఆసుపత్రి,
గాంధీ బోధించిన "సేవ" భావనను పూర్తిగా కోల్పోయింది.
ఇక్కడ సేవలేమీ లేవు ం నిర్లక్ష్యం మాత్రమే రాజ్యమేలుతోంది.

"ప్రజల ప్రాణాలను కాపాడండి"

రోగులు, అటెండర్లు, స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు "ఇది రాజకీయాల సమయం కాదు, ఇది రక్షణ సమయం."

**"ఇప్పటికైనా మేల్కొని, గాంధీ ఆసుపత్రిని మళ్లీ ప్రజల ఆసుపత్రిగా మార్చండి."**
**పేరు మిగిలింది, సేవ మాయమైంది.**
**మహాత్మా గాంధీకి స్మారకంగా ఉండే ఆసుపత్రి**
**ఇప్పుడు స్మారక చిహ్నంలా నిలుస్తోంది.**
**ఇది ప్రజల విజ్ఞప్తి కాదు**
**ఇది ప్రజల హృదయారావం, గాంధీ ఆత్మకు వినిపించే చివరి శబ్దం.**









# ఇవాళ రేవంత్ రెడ్డి ఆర్టీసీని అమ్మకదొబ్బే లాగా ఉన్నాడు

## ఆర్టీసీని ప్రైవేట్ చేయాలని కుట్ర చేస్తున్నాడు : మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

హైదరాబాద్ లో కమీషన్ల కోసం బడా బడా కాంట్రాక్టర్లకు, ఎలక్ట్రిక్ బస్సుల కాంట్రాక్టులు కట్టబెట్టడానికి ఈ కుట్రకు తెరలేపావు. ఎలక్ట్రిక్ బస్సులే కదా ఆర్టీసీ బస్సులు ఉండవని.. ఉప్పల్, మియాపూర్లో ఉన్న ఆర్టీసీ వర్క్ షాపులను అమ్మేస్తున్నాడు. జూబ్లీ బస్ స్టాండుతో సహా రాష్ట్రంలో ఉన్న అనేక బస్ స్టాండులు కుదపెట్టి రేవంత్ రెడ్డి 1500 కోట్లు అప్పు తేచాడు. ఉన్న బస్సులన్నీ ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఇచ్చి కిలోమీటర్‌కు రూ.59 కట్టబెట్టే కుట్ర చేస్తున్నావు – మాజీమంత్రి హరీష్ రావు




# సమర్థవంతమైన అభ్యర్థుల జాబితాను ఎంపిక చేయండిసీఎం రేవంత్ రెడ్డి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 09 స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసింది జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్,ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావటం మొదటి విడత నామినేషన్లు ధాఖలు ప్రారంభం అయిన క్రమంలోసీఎంరేవంత్ రెడ్డి,గురువారంమంత్రుల రివ్యూ సమావేశంనిర్వహించారు.జిల్లాఅధ్యక్షులుకీలక నేతలు కార్యకర్తలతోజూమ్ మీటింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తన్నామని సీఎం రేవంత్‌రెడ్డి,అన్నారుఅభ్యర్థులనుఖరారు చేసి బీ"ఫారం ఇవ్వాలని, నో డ్యూ పత్రాలు ఇప్పించాలని ఆదేశించారుపార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడా రు.ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్యనేతలతోచర్చించిఅభ్యర్థులను ఖరారు చేయాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్, పదవులఎంపికపై పీసీసీ నిర్ణయిస్తుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. తొలివిడత కోసంరాత్రికిఅభ్యర్థుల జాబితా సిద్ధం కావాలి అని సూచించారు.



# ఎం బి బి ఎస్ విధార్థినిని సత్కరించిన భూక్యా సురేష్ నాయక్





నివాస్ న్యూస్ ప్రతినిధి

ది :-9/10/2025 గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట కు చెందిన సప్పిడి. రాధాకృష్ణ మరియు కుమారి దంపతుల కుమార్తే సప్పిడి. అఖిల ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో 7745 ర్యాంక్ సాధించి భూపాలపల్లి ప్రభుత్వ కళాశాలలో ఉచిత సీట్ సంపాధించిన సందర్భంగా ఈ రోజు అఖిల ను ఘనంగా సత్కరించి, మిఠాయి తినిపించి భవిష్యత్తు లో మరెన్నో విజయాలను అధిరోహించాలని ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

# జాతీయ స్థాయి కటింగ్ పోటీలకు ఎంపిక

## వి దీపిక. పిఈటి గోపాలం.ను సన్మానించిన మంత్రి.జూపల్లి కృష్ణారావు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన 44వ జూనియర్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా బాలికల జట్టు తరుపున ఆడి మూడో స్థానం పొందుటకు కృషిచేసిన నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు వెంకటస్వామి జ్యోతి నాల్గవ చిన్న కూతురు వి. దీపిక ప్రస్తుతము నారాయణపేట జిల్లా, మక్తల్ బాలికల గురుకుల కలాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతు రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం దగ్గర మెరుగైన శిక్షణ పొంది, రాష్ట్రస్థాయి క్రీడల్లో 32 జిల్లాలు పాల్గొన్న జట్లతో పోటీపడి అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి మూడో స్థానం పొందినందులకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ,దర్మతేజ సహకరం ఈ నెల 8న కొల్లాపూర్ మండల కేంద్రంలో జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన వి.దీపికను, కోచ్ విశ్రాంత పీఈటి బి.గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనుటకు వి.దీపికకు నగదు ఐదువేల రూపాయలు మంత్రివర్యులు అందించి, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొల్లాపూర్, వరిదేల వాసి కోచ్ విశ్రాంత పి ఈ టి బి.గోపాలం మాట్లాడుతూ వెనుకబడిన నల్లమల్ల గ్రామీణ ప్రాంతంలోని క్రీడా అనుమత్యము రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై నవంబర్ 5 నుండి 10 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, ఘజియాబాద్ లో జరుగు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటుందని క్రీడాకారిణి ని అభినందిస్తూ, చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలుపుతూ బాలికను గ్రామ ప్రజలందరూ ఘనంగా సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కొల్లాపూర్ ఎస్సై హర్శికేస్ తన చాంబర్లో అమ్మాయిని ఘనంగా సన్మానించి అభినందించారు క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. జాతీయస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన మక్తల్ గురుకుల కళాశాల బాలిక వి. దీపికను, అందుకు కృషి చేసిన పీఈటి లావణ్యను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, కళాశాల ప్రిన్సిపల్ మంజుల విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక సహకారం అందించిన చందర్ నాయక్, రామన్ గౌడ్, మాల వెంకటస్వామి, మున్నూరు నిరంజన్, జగపతిరావు పాల్గొన్నారు.

# విగ్రహ పునః ప్రతిష్టాపనకు గడ్డం ఆశమ్మ10.000.వేలు రూపాయలు విరాళం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో గల శ్రీ వ్యాసరాయుల మహర్షిచే ప్రతిష్టించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన లో భాగంగా తన వంతు సహాయంగా భక్తితో గడ్డం ఆశమ్మ రూ.10.000 వేల. రూపాయలను. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహేష్ గౌడ్,సి.అశోక్,జి.శేఖర్ లకు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గడ్డం ఆశమ్మను అభినందించి శాలువాతో సత్కరించారు.అనంతరం కమిటీ సభ్యుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ అంజన్న స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపనలో భాగంగా ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహాయం అందించి విగ్రహ పునః ప్రతిష్టాపనలో భాగస్వాములు కావాలని కోరారు

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన మనువాద శక్తుల దాడిని ఖండిస్తూ నిరసన




హనుకొండ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి :-

ఈరోజు గోపాల్పూర్ రేణుక ఎల్లమ్మ కాలనీలో సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వి రాజు అధ్యక్షతన హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వి వీరన్న మాట్లాడుతూ మతోన్మాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది చేసిన దాడి యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు సిజెఐ పై జరిగిన దాడి ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని భారత రాజ్యాంగంపై దాడి అని ప్రపంచ దేశాల ముందు ప్రజాస్వామ్యం ఔన్నత్యాన్ని కించపరిచే చర్య అని సనాతన ధర్మం పేరుతో మతోన్మాద వారసులు బరితెగించి ప్రజాస్వామ్యం వ్యవస్థల్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నారు న్యాయవ్యవస్థపై చేసిన ఈ దాడి దేశ విద్రోహ చర్య అని అన్నారు స్వతంత్ర పోరాటంలో లేని మతోన్మాదులు దేశంపై దేశభక్తిపై గౌరవం లేని దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు డి రమేష్ మరియు ఇతర పార్టీ సభ్యులు సబిత పద్మ శృతి లాలు సాంబయ్య సమ్మయ్య స్వప్న మల్లేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# దళిత ఉద్యమ సామాజిక వర్గానికె ZPTC కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలి, రాష్టంలో నాలుగు జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు మాదిగలకు కేటాయించాలి .... చిన్నస్వామి



నివాస్ న్యూస్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ నుండి గీసుకొండ మండలం ZPTC టికెట్ ఆశిస్తున్న దళిత ఉద్యమ సామాజిక నాయకుడు కేదాసి మోహన్ మాదిగ గారికే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS-TS) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరంగల్ జిల్లా ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ / మానిటరింగ్ కమిటీ మెంబర్ దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి డిమాండ్ చేశారు అదేవిధంగా గీసుకొండ మండలంలోని అన్ని దళిత సామాజిక కులసంఘాలు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిన్న స్వామి మరియు(MRPS) నమిండ్ల క్లైమేంట్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ.... కేదాసి మోహన్ మొదటినుండి ఆయన కుటుంబం కాంగ్రెస్ పార్టీ 1991 సంవత్సరము నుండి 2006 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీలో పూర్తిస్థాయిలో పనిచేసిన చరిత్ర ఉంది ఆ తర్వాత దళిత ఉద్యమంలో పనిచేస్తూ దానితోపాటు సామాజిక సమస్యల పట్ల కూడా అనేక ఉద్యమాలు చేసినటువంటి చరిత్ర కలిగిన నేతగా పేరు ఉన్న నాయకుడు అలాగే కాంగ్రెస్ పార్టీలో కూడా ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా వారి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరిస్తున్న దళిత నేత ఇదే సందర్భంలో గీసుకొండ ZPTC ఎస్సీ రిజర్వుడ్ అయినందున కాంగ్రెస్ పార్టీ నుండి కేదాసి మోహన్ కే టికెట్ ఇవ్వాలి, అంబేద్కర్ వాదిగా గీసుగొండ మండలమే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా మంచి పేరు ఉన్న నాయకునిగా గుర్తింపు ఉన్న నేత అని అన్నారు.... ఈ సమావేశంలో..MRPS రాష్ట్ర కార్యదర్శి ఆరెపల్లి బాబు మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముల బిక్షపతి, జిల్లా యువసేన అధ్యక్షులు కేదాసి ప్రేమ్ సాగర్, జిల్లా కార్యదర్శి ఇల్లందుల సురేష్, నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఆకులపల్లి ఉప్పలయ్య, గీసుకొండ మండల అధ్యక్షులు బరిగల యాకోబు, దుగ్గొండి మండల అధికార ప్రతినిధి నల్ల బాబురావు, విలీన గ్రామాల అధ్యక్షులుల్యాదల్ల చిన్ని, జిల్లా ప్రచార కార్యదర్శి కొంగర స్వామి, తదితరులు పాల్గొన్నారు

# కేదాసి మోహన్ కే జెడ్పిటిసి టికెట్ ఇవ్వాలి

-ప్రశ్నించే గొంతుక కేదాసి మోహన్!
-సమ సమాజం కోసం పోరాడుతున్న ఉద్యమ కారుడు!
-గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి!
-జడ్పిటిసి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తాం!
-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టి సారించాలి!
-ప్రముఖ న్యాయవాది ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్!



వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి 9అక్టోబర్ 2025

ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ సమ సమాజం కోసం నిరంతరం మహనీయుల బాటలో పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ మాదిగకే గీసుకొండ మండల జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్,ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని బొడ్డు చింతల పెల్లి శివారులో గల నాగయ్య పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేదాసి మోహన్ సామాజిక ఉద్యమకారుడుగా,క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా కొనసాగుతూ ఎమ్మార్పీఎస్ నాయకుడిగా సమాజంలో పీడిత వర్గాల పక్షాన ప్రశ్నించే గొంతుకగా నిలుస్తూనే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశాడని అదే విధంగా గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాడని వారు తెలిపారు. కేదాసి మోహన్ కు జడ్పిటిసిగా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్లు కేటాయించి అవకాశం కల్పిస్తే సామాజిక దళిత ప్రజాసంఘాలమంతా కలిసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఇందుకు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల నాయకులు మోరే ఐలయ్య,కల్వల చంద్,స్వామి,నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# జూబ్లిహిల్ బాధ్యతలు హరీష్ రావుకి కూడా !



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బాధ్యతను కేటీఆర్‌కు అప్పగించారు కేసీఆర్. అందుకే హరీష్ రావు ఇప్పటి వరకూ జోక్యం చేసుకోలేదు. అయితే ఇప్పుడు హరీష్ రావు కూడా రంగంలోకి దిగారు. పార్టీ వ్యవహారాలను.. వ్యూహాలను పర్యవేక్షించడం ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతోనే కేసీఆర్ నుంచి హరీష్ కు సంకేతాలు వచ్చాయని..జూబ్లీహిల్స్ బాధ్యతలు చూసుకోవాలని సందేశం వచ్చినట్లుగా చెబుతున్నారు. దీంతో కేటీఆర్ తో కలిసి హరీష్ రావు.. సమావేశం నిర్వహించారు.

జూబ్లీహిల్స్ లో వార్డుల వారీగా.. బస్తీల వారీగా పార్టీ నేతలకు బాధ్యతలు అప్పగించారు. వారందరికీ ప్రచార వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. బూత్ కమిటీలతో సమావేశం అయి.. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వ్యూహాలు సిద్ధం చేసుకోవాలని సలహాలిచ్చారు. ప్రచారం చివరిరోజు వరకూ తాము అండగా ఉంటామని.. రోడ్ షోలు నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. బాకీ కార్డును ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అందర్నీ బీఆర్ఎస్ వైపు మళ్లించాల్సి ఉందని దిశానిర్దేశం చేశారు.

హరీష్ రావు పై కేసీఆర్‌కు చాలా నమ్మకం ఉంది. గతంలో ఈటల రాజేందర్ ఉపఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంత్రిగా ఉన్నప్పటికీ కేటీఆర్ కు ఆ బాధ్యత ఇవ్వకుండా హరీష్ రావుకే ఇచ్చారు. అలాగే మునుగోడుతో పాటు పలు ఎన్నికల్లో హరీష్ బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు కేటీఆర్ కే పూర్తి బాధ్యత అప్పగించినా.. షెడ్యూల్ వచ్చే సరికి హరీష్ రావును రంగంలోకి దింపారు. హరీష్ సమర్థతపై కేసీఆర్ కు ఉన్న నమ్మకం అదని ఆయన అనుచరులు అంటున్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త మంత్రి తుమ్మల కీలక ప్రకటన

హైదరాబాద్, నివాస్ న్యూస్ అక్టోబర్ 9



మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మద్దతు ధరకు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంపై మంత్రి తుమ్మల చర్చించారు. మొక్కజొన్న పంటకు కేంద్రం మద్దతు ధర ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కొనుగోళ్లకు ముందుకు రాలేదని.. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సూచనతో రాష్ట్ర ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. గత సంవత్సరం కూడా కేంద్రం కేవలం మద్దతు ప్రకటనకే పరిమితమై, ఎలాంటి కొనుగోళ్లు జరపకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే దాదాపు రూ.535 కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్రంలో పండిన జొన్న పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 6,24,544 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని, సాగు పరిస్థితులు మెరుగవ్వడంతో సగటున ఎకరాకు 18.50 క్వింటల్ దిగుబడి వచ్చి, మొత్తం 11.56 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి అవుతుందని అంచనా వేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఈ సీజన్ లో 8.66 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేశామని తెలిపారు. సెప్టెంబర్ 3 వ వారం నుండే మార్కెట్లోకి భారీగా మొక్కజొన్న పంట రావడం వలన ధరలు తగ్గిపోయాయని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధరలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన %మీరా (?%2,400/క్వింటల్) కన్నా ?441 తక్కువగా రూ. 1,959 రూపాయలు ఉందని, దీని వలన మొక్క రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. 8.66 లక్షల మెట్రిక్ టన్నులు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంపైరూ.2400 కోట్ల భారం పడుతుందని, అయినప్పటికీ రాష్ట్ర రైతుల ప్రయోజనార్థం మద్ధతు ధర చెల్లించి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులు తమ ఉత్పత్తిని సమీపంలోని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, మద్దతు ధర పొందవలసిందిగా రైతులకు సూచించారు. రాష్ట్రంలోని మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు ఈ మద్దతు ధర అవకాశాన్ని వినియోగించుకొని, తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్మకాలు చేయకుండా, మార్క్ ఫెడ్ నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని రైతులను కోరారు. అదేవిధంగా పాస్. స్కీం కింద కేంద్రం కొనుగోలు చేసే పెసర, మినుము, సోయాచిక్కుడు, కంది, వేరుశనగ లాంటి పంటలపై కేంద్రం 25% సీలింగ్ విధించిందని, రైతులు పండించిన పంటలను పూర్తిగా కొనగోలు చేయడానికి ఈ సీలింగ్ అడ్డంకిగా మారుతుందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సీలింగ్‌ను దాటి రైతులు పండించిన మొత్తం పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్టు తెలిపారు. మొక్కజొన్న, జొన్న లాంటి పంటలకు కేవలం మద్దతు ప్రకటనలకే పరిమితం కాకుండా ధరలు పడిపోయినప్పుడు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్టైతే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉండదని, రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటవుంతుని మంత్రి అభిప్రాయపడ్డారు.

# చెత్త నుండి విద్యుదుత్పత్తి కోసం జిందాల్, ఆంటోనీలారాతో ఒప్పందం

అమరావతి బ్యూరో : చెత్త నుండి విద్యుదుత్పత్తి చేసే ప్రాజెక్టులను సైతం రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టింది. ఈ మేరకు ప్రభుత్వానికి జిందాల్, ఆంటోనీలారా సంస్థలకు మధ్య ఒప్పందం కుదిరింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ ఈ తరహా ప్లాంట్లు ఏర్పాటు చేయడం దేశంలో ఇదే తొలిసారి అని తెలిపారు. కర్నూలు, కడపలో ప్లాంట్ల ఏర్పాటుకు ఆంటోనీలారా సంస్థతోనూ, నెల్లూరు, కాకినాడ ప్లాంట్ల ఏర్పాటుకు జిందాల్‌తోనూ ఒప్పందాలు చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

# మోహన్ బాబుకి బిగ్ షాక్.. అత్యాశకు పోయి ఢమాల్!



**తిరుపతి నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

విద్యార్థుల నుంచి ఫీజ్ రూపంలో రూ.26 కోట్లు అదనంగా వసూలు చేశారని.. ఇటీవల తిరుపతిలోని మంచు మోహన్ బాబు యూనివర్సిటీ మీద ఆరోపణలు విచారణ జరిపి.. అది నిజమేనంటూ ఆంధ్ర రాష్ట్ర ఉన్నత విద్యా కమిషన్ నిర్ధారణ 15 లక్షల జరిమానా విధింపు.. రూ.26 కోట్లు 15 రోజుల్లో తిరిగివ్వాలని ఆదేశాలు యూనివర్సిటీ గుర్తింపుని కూడా రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వానికి సిఫారసు

# గతేడాది 1.31 లక్షల దరఖాస్తులు, ఈసారి 1581 మాత్రమే



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

మద్యం దుకాణాల టెండర్లకు దరఖాస్తులు కరువు ప్లీజ్ దరఖాస్తు చేసుకోండి, మద్యం వ్యాపారాన్ని మించినది ఇంకోటి లేదంటూ ఎక్సైజ్ శాఖ అధికారుల ప్రచారం..అయినా లభించని స్పందన తెలంగాణలో మద్యం దుకాణాల గడువు ముగుస్తుండడంతో కొత్త టెండర్లకు దరఖాస్తులను పిలిచిన ప్రభుత్వం గతేడాది 1.31 లక్షల దరఖాస్తులు రాగా, ఈసారి రెండు వారాలుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నా, కేవలం 1581 దరఖాస్తులే రావడంతో ఆశ్చర్యానికి గురవుతున్న ఎక్సైజ్ అధికారులు ఈ ఏడాది కూడా మద్యం టెండర్ల దరఖాస్తులు భారీగా వస్తాయని, దాదాపు 3వేల కోట్ల ఆదాయాన్ని అంచనా వేసిన ప్రభుత్వంమద్యం దరఖాస్తు ధరను గత ఏడాది 2 లక్షలు ఉండగా దాదాపు 50 శాతం పెంచి 3 లక్షలు చేయడంతో వ్యాపారులు ఆసక్తి చూపడంలేదని విమర్శలు దరఖాస్తుల స్వీకరణకు కేవలం 10 రోజుల గడువు మాత్రమే ఉండడంతో, ప్రభుత్వ ఆదాయం అంచనాలు చేరుకోవాలంటే కనీసం రోజుకు 10వేల దరఖాస్తులు రావాలని అధికారుల వెల్లడి గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి భారీగా దరఖాస్తులు తగ్గాయని పేర్కొన్న ఎక్సైజ్ శాఖ అధికారులు

# డిగ్రీ అర్హతతో ప్రాసార్ భారతిలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఎంపికైతే నెలకు రూ.80 వేల జీతం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

ప్రసార్ భారతి దేశంలోని వివిధ బ్రాంచుల్లోని పలు విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద హైదరాబాద్ సహా రాంచీ, చెన్నై, బెంగళూరు, ముంబై, సిమ్లా నగరాల్లో మొత్తం 59 సీనియర్ కరస్పాండెంట్, యాంకర్ కమ్ కరస్పాండెంట్ గ్రేడ్–2, బులిటెన్ ఎడిటర్, బ్రాడ్ కాస్ట్ ఎగ్జిక్యూటివ్, వీడియో పోస్ట్ ప్రొడక్షన్ అసిస్టెంట్, అసైన్‌మెంట్ కో–ఆర్డినేటర్ తదితర పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 21, 2025వ తేదీలోపు ఆన్‌లైన్‌లో విధానంలో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు.

పోస్టుల వివరాలు ఇవే..

సీనియర్ కరస్పాండెంట్ పోస్టుల సంఖ్య: 2

యాంకర్ కమ్ కరస్పాండెంట్ గ్రేడ్–2 పోస్టుల సంఖ్య: 7

యాంకర్ కమ్ కరస్పాండెంట్ గ్రేడ్–3 పోస్టుల సంఖ్య: 10

బులిటెన్ ఎడిటర్ పోస్టుల సంఖ్య: 4

బ్రాడ్ కాస్ట్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల సంఖ్య: 4

వీడియో పోస్ట్ ప్రొడక్షన్ అసిస్టెంట్ పోస్టుల

# దేశ కుబేరుల జాబితా అగ్రస్థానంలో ముఖేష్ అంబానీ!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 09**

రిలయన్స్ వ్యాపార వాణిజ్య అధినేత ముఖేష్ అంబానీ,మరోసారి అత్యంత సంపన్నుడిగా నిలిచారు. ఫోర్బ్స్ విడుదల చేసిన జాబితాలో మరోసారి అగ్రస్థానంలో నిలిచారు. దేశంలోని 100 మంది అగ్రగామి కుబేరుల జాబితాను ఫోర్బ్స్ గురు వారం విడుదల చేసింది. ఈ జాబితాలో ముకేశ్ టాప్ ప్లేస్ లో నిలిచారు. ప్రస్తుతం ముకేశ్ అంబానీ నికర ఆదాయం సుమారు 105 బిలియన్ డాలర్లుగా ఉంది. అయితే, గత సంవత్సరంతో పోలిస్తే మాత్రం 12శాతం 14శాతం ఆదాయం క్షీణించింది. ఇదిలాఉంటే.. రిలయన్స్ ఇండస్ట్రీస్ టెలి కమ్యూనికేషన్ సంస్థ జియో పబ్లిక్ ఇష్యూకు రానుంది. 2026 తొలి అర్ధభాగంలో తాము ఐపీవోకు వస్తున్నట్లు రిలయన్స్ సీఎండీ ముకేశ్ అంబానీ వార్షిక సమావేశంలో వెల్లడించారు. మరోవైపు.. కృత్రిమమేధను విస్తృతంగా వినియోగంలోకి తెచ్చేందు కు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అనుబంధంగా 'రిలయన్స్ ఇంటెలిజెన్స్' ఏర్పాటు గురించి ప్రకటన చేసింది. భారతదేశంలో 100 మంది అగ్రగామి కుబేరుల ఫోర్బ్స్ జాబితాలో గౌతమ్ అదానీ రెండో స్థానంలో నిలిచారు. 92 బిలియన్ డాలర్లతో రెండో స్థానాన్ని సొంతం చేసుకోగా.. ఓపీ జిందాల్ గ్రూప్‌నకు చెందిన సావిత్రి జిందాల్ 40.2 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో నిలిచారు. టెలికాం దిగ్గజం సునీల్ మిట్టల్ నాల్గో స్థానంలో నిలవగా.. అతని సంపద 34.2 బిలియన్ డాలర్లు. ఈ సంవత్సరం అత్యధికంగా డాలర్లు సంపాదించిన వ్యక్తిగా సునీల్ మిట్టల్ నిలిచారు. ఇక టెక్ బిలియనీర్ శివ నాడార్ ఐదో స్థానంలో నిలిచారు. ఆయన సంపద 33.2బిలియన్ డాలర్లు.

# తిరుపతి జిల్లా రేణిగుంటలోని చైనా దేశస్తుడి నివాసంలో ఈడీ సోదాలు

**రేణిగుంటలో నివాసం ఉంటున్న చైనా దేశస్తుడు డ్యూయాంగన్**




**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

బిగ్ కిచెన్ పేరుతో చైనా కంపెనీలలో పని చేస్తున్న ఉద్యోగులకు ఆహారం సరఫరా చేస్తూ వ్యాపారం సాగిస్తున్న డ్యూయాంగన్ కోట్ల రూపాయల వ్యాపారం చేస్తూ పన్నులు చెల్లించడం లేదన్న అనుమానంతో సోదాలు తిరుపతి జిల్లా, రేణిగుంటలో చైనా జాతీయుడి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. డ్యూయాంగన్ అనే వ్యక్తి "బిగ్ కిచెన్" పేరుతో చైనా కంపెనీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆహారం సరఫరా చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అయితే, వీసా నిబంధనలు ఉల్లంఘించడం, పన్నులు చెల్లించకపోవడం, వివిధ కంపెనీల పేరుతో వ్యాపారాలు నిర్వహించడం వంటి అంశాలపై అనుమానాలు వ్యక్తమవడంతో ఢిల్లీ, చెన్నై నుంచి ఈడీ అధికారులు రేణిగుంటకు చేరుకుని అతని నివాసంలో సోదాలు జరిపారు. డ్యూయాంగన్‌కు సంబంధాలున్న కంపెనీలను, ఆర్థిక లావాదేవీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఇదే క్రమంలో ఏర్పేడు మండలం వికృతమాలలో అతను నిర్వహిస్తున్న స్క్రాప్ గోడౌన్‌లో కూడా సోదాలు నిర్వహించారు. అంతే కాకుండా రేణిగుంటలోని అతడి ఇంటి వద్దకు బ్యాంకు అధికారులను పిలిపించి విచారణ జరిపినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, 2021లో రేణిగుంట పోలీస్‌స్టేషన్‌లో వీసా ఉల్లంఘన, ఫోర్జరీ, అనధికారిక నివాసం వంటి అభియోగాలతో డ్యూయాంగన్‌పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ కేసు విచారణలో ఉంది. ఆ సమయంలో పోలీసులు అతని పాస్‌పోర్టును సీజ్ చేసి తిరుపతి కోర్టుకు అప్పగించారు. అప్పటి నుంచి డ్యూయాంగన్ రేణిగుంటలోనే ఉండి కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈడీ అధికారులు సోదాలు జరిపారు.

# విశాఖ, గుంటూరు నగరాల్లో ఐటీ దాడులు

**గుంటూరులో కందిపప్పు కమిషన్ ఏజెంట్ వెంకటేశ్వరరావు నివాసం, కార్యాలయాల్లో ఐటీ సోదాలు**

**కీలక ఆధారాలు సేకరించిన ఐటీ అధికారులు**

**విశాఖలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుడి నివాసంలోనూ సోదాలు**




గుంటూరు నివాస్ న్యూస్ అక్టోబర్ 9ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు నగరంలో ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) అధికారులు నిర్వహిస్తున్న సోదాలు రెండో రోజు కూడా కొనసాగాయి. కందిపప్పు కమీషన్ ఏజెంట్ వెంకటేశ్వరరావు నివాసం, కార్యాలయాల్లో అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కందిపప్పు సరఫరా కాంట్రాక్టు పొందిన వెంకటేశ్వరరావు భారీ స్థాయిలో వ్యాపారం చేసి కూడా ఆదాయ పన్నులు చెల్లించలేదని అధికారులు గుర్తించారు. ఆయన గత 30 ఏళ్లుగా కమీషన్ వ్యాపారంతో పాటు రియల్ ఎస్టేట్, బంగారం వ్యాపారం కూడా చేస్తున్నట్లు సమాచారం.

సోదాల విస్తరణ

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బంగారు బిస్కెట్ల వ్యాపారులపై జరిపిన సోదాల్లో గుంటూరు, విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన ఏజెంట్ల పేర్లు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఐటీ అధికారులు అప్రమత్తమై విజయవాడ ఐటీ దర్యాప్తు విభాగం ఆధ్వర్యంలో 30 బృందాలను ఏర్పాటు చేసి గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం, వినుకొండ ప్రాంతాల్లోని దాల్ మిల్లులు, ఏజెంట్ల ఇళ్లు, కార్యాలయాలపై సోదాలు చేపట్టారు.

చిట్టీల వ్యాపారం వెలుగులోకి

గుంటూరు దర్గారోడ్డులోని వెంకటేశ్వరరావు ఫ్లాట్‌లో జరిగిన తనిఖీల్లో ఐటీ అధికారులకు కీలక ఆధారాలు లభించాయి. కందిపప్పు, పచ్చిపప్పు వ్యాపారాలతో పాటు రూ.1 కోటి నుంచి రూ.2 కోట్ల విలువైన చిట్టీలు కూడా నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీటిలో భాగస్వాముల పేర్లు, లావాదేవీల వివరాలను ఐటీ బృందాలు సేకరిస్తున్నాయి.

రాష్ట్రాల వారీగా విచారణ

వెంకటేశ్వరరావు నుంచి సరుకులు కొనుగోలు చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల మిల్లర్లు ఎవరు? ఎంతమేరకు లెక్కల్లో చూపారనే అంశాలపై అధికారులు సమగ్ర పరిశీలన చేస్తున్నారు. త్వరలోనే ఆ మిల్లుల ఖాతా పుస్తకాలు, జీఎస్టీ రికార్డులు తనిఖీ చేయనున్నారు.

బినామీలు, ఆస్తుల జాబితా సేకరణ

కమీషన్ ఏజెంట్లు బ్యాంకుల్లో జరిపిన లావాదేవీలు, లాకర్లలో భద్రపరచిన బంగారం, వెండి, ఆస్తుల వివరాలు సేకరించారు. వీరికి బినామీలుగా ఉన్నవారి వివరాలను కూడా రాబట్టారు. సోదాల్లో పలు ఆశ్చర్యకర విషయాలు వెలుగుచూశాయి.

వైజాగ్ ఏజెంట్‌పై కూడా సోదాలు

విశాఖపట్నంలోని మరో కమీషన్ ఏజెంట్ ఇంట్లోనూ అధికారులు దాడులు చేశారు. అతడు నాలుగు అంతస్తుల భవనంలో ప్రింటింగ్ ప్రెస్ నడుపుతూ, రూ.1–2 లక్షల విలువైన శుభలేఖలను ముద్రిస్తున్నట్లు గుర్తించారు. అలాగే అతడు బంగారం, వెండి, ఎలక్ట్రానిక్ వస్తువులు, సిమెంటు, ఫర్నీచర్ వ్యాపారాలు కూడా నిర్వహిస్తున్నట్లు తేలింది.

అంతేకాక ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం పనిచేస్తున్న వారికి పెట్టుబడులు పెడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యాపారాల్లో ఎంతమేరకు జీఎస్టీ, ఐటీ రిటర్నులు సమర్పించారనే దానిపై సమగ్రంగా విచారణ కొనసాగుతోంది. ఈ సోదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యాపార వర్గాల్లో కలకలం రేగింది.

# విజయవాడ-హైదరాబాద్ హైవే విస్తరణ.. కిలోమీటర్‌కు రూ.45 కోట్ల అంచనా!

**హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ**

**నవంబర్ నాటికి డీపీఆర్ పూర్తి చేయాలని లక్ష్యం**

**మొత్తం రూ.10,391 కోట్లతో భారీ ప్రాజెక్టు**

**వచ్చే ఏడాది మార్చి కల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి**

**ఏపీలో కొత్తగా 162 హెక్టార్ల భూసేకరణకు ఏర్పాట్లు**

**231 కిలోమీటర్ల మేర విస్తరణ పనులు**




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత కీలకమైన హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–65) ఆరు వరుసల విస్తరణ పనులు ఊపందుకున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను నవంబర్ మొదటి లేదా రెండో వారంలోగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అనంతరం వచ్చే ఏడాది మార్చి నాటికి టెండర్ల ప్రక్రియను ముగించి, వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. తెలంగాణలోని దండుమల్కాపూర్ సమీపంలోని ఆందోల్ మైసమ్మ ఆలయం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ కనకదుర్గమ్మ గుడి వరకు మొత్తం 231.32 కిలోమీటర్ల మేర ఈ రహదారిని విస్తరించనున్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం మొత్తం రూ.10,391.53 కోట్లు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో నిర్మాణ పనులకు రూ.6,775.47 కోట్లు, భూసేకరణ వంటి ఇతర అవసరాలకు రూ.3,616.06 కోట్లు కేటాయించారు. దీని ప్రకారం కిలోమీటర్ నిర్మాణానికి సగటున రూ.44.92 కోట్లు ఖర్చు చేయనున్నారు. ప్రాజెక్టులో భాగంగా రహదారి వెంట పలు కీలక నిర్మాణాలు చేపట్టనున్నారు. 33 మేజర్ జంక్షన్లు, 105 మైనర్ జంక్షన్లతో పాటు 4 కొత్త ఫ్లైఓవర్లు, 17 వెహికల్ అండర్‌పాస్‌లు/ఓవర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఏపీ పరిధిలో రెండు కొత్త బైపాస్‌లను కూడా నిర్మించనుండగా, మొత్తం ప్రాజెక్టులో 22.5 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ విధానంలో రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం 94 చోట్ల విశ్రాంతి ప్రాంతాలు, 16 బస్ షెల్టర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ పరిధిలో కొత్తగా 162 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని, దీనికి సుమారు రూ.1,414 కోట్లు అవసరమని అధికారులు తేల్చారు. భూసేకరణ, ఇతర అడ్డంకులపై చర్చించేందుకు ఇటీవలే ఎన్‌హెచ్ఏఐ, రోడ్లు–భవనాల శాఖ అధికారులు ఇతర ప్రభుత్వ శాఖలతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. డీపీఆర్‌ను ఖరారు చేసేందుకు వీలుగా రహదారి మార్గంలోని విద్యుత్ స్తంభాలు, చెట్లు, ఇతర నిర్మాణాల వివరాలను అక్టోబర్ చివరి నాటికి అందించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలన్నీ పూర్తయ్యాక, తుది డీపీఆర్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించనున్నారు.

# రైల్లో మహిళా ఐటీ ఉద్యోగికి లైంగిక వేధింపులు

## ఏపీ చిత్తూరుకు చెందిన టెక్స్ టైల్స్ వ్యాపారి అరెస్ట్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9 తమిళనాడు ఈరోడ్‌కు చెందిన 24 ఏళ్ల మహిళ బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఐటీ కంపెనీలో ఉద్యోగం మంగళవారం రాత్రి బెంగళూరు నుంచి తన స్వస్థలం ఈరోడ్‌కు కుర్లా ఎక్స్ ప్రెస్ రైల్లో రిజర్వ్ కంపార్ట్మెంట్‌లో ప్రయాణం.నిన్న ఉదయం రైలు ధర్మపురి దాటిన సమయంలో మహిళపై ఓ వ్యక్తి లైంగిక వేధింపులు షాక్ కు గురై కేకలు వేసిన మహిళ. తోటి ప్రయాణికుల సాయంతో పట్టుబడిన నిందితుడు నిన్న తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో సేలం రైల్వే స్టేషన్‌లో ఆ నిందితుడిని అరెస్ట్ చేసిన రైల్వే పోలీసులు చిత్తూరుకు చెందిన శంకర్(45)గా గుర్తింపు.. వస్త్ర వ్యాపారం కోసం ఈరోడ్ కు వచ్చినట్లు గుర్తింపు



# దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షోకు ఆర్థిక సహాయం చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

దివ్యాంగుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే ఉద్దేశంతో జరగబోయే దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షో కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే .చిర్రి బాలరాజు తమ చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.20,000/– ఆర్థిక సహాయం అందించారు. ఈ నెల 19వ తేదీ ఆదివారం, కుక్కునూరు మండలం మారేడుబాక గ్రామంలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. సుప్రీం సినిమా ద్వారా ప్రసిద్ధి పొందిన దివ్యాంగుల డాన్స్ మాస్టర్ నాగేశ్వరరావు స్వయంగా ఎమ్మెల్యే ని కలసి ఆహ్వానించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బాలరాజు తప్పక హాజరవుతానని హామీ ఇస్తూ, కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్ని సహాయాలను అందిస్తానని తెలిపారు. దివ్యాంగుల ప్రతిభకు తోడుగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఇవ్వడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.



# వరంగల్ దీపం ఉండగానే ఇల్లు చక్క పెట్టేస్తున్నారు



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అయ్యేందుకు తమ వారసులను ఇప్పుడే రంగంలోకి దించేందుకు ప్రముఖ కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారు. ఈమేరకు జడ్పీ ఛైర్మన్ లాంటి కీలక పదవుల్లో వారి వారసులను నిలబెట్టేందుకు సిద్ధమయ్యారట. ఈ వరుసలో వేం కృష్ణ భార్గవ్ రెడ్డి, దొమ్మాటి మౌనిక, కుంజ కుసుమ, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, పొంగులేటి సప్నిలను బరిలోకి దింపుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే హాట్ టాపిక్.

# ఉత్తరాంధ్ర సిగలో జగన్ చిచ్చు విజయనగరం ఎంపీ అప్పలనాయుడు ఫైర్




**విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

ప్రశాంతమైన ఉత్తరాంధ్ర సిగలో చిచ్చు పెట్టడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ నాటకీయ పర్యటనకు వచ్చారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దళితులు, గిరిజనులను దగా చేసిన జగన్ ముందుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వైద్య కళాశాలలను కూడా పూర్తిచేయని జగన్ ఇప్పుడు ఉత్తరాంధ్ర పర్యటన చేపట్టడం సిగ్గుచేటన్నారు. పరిమితులతో కూడిన అనుమతులు ఇస్తే వంద వాహనాల్లో పర్యటనకు వెళ్తామని చెప్పడం ద్వారా వైసీపీ నేతల అసలు రంగు బయటపడిందని కలిశెట్టి విమర్శించారు.

# బాండ్ పేపర్‌పై సంతకం చేశాకే పోటీ చేయాలి

**సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులకు యువత స్ట్రాంగ్ కండీషన్**




**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

అక్రమ ఆస్తులు సంపాదించనని.. ఐదేళ్ల తర్వాత ఆస్తులు పెరిగితే గ్రామానికి తిరిగి ఇస్తానని.. తప్పుడు లెక్కలు చూపించనని, గ్రామాభివృద్ధికి సేవకుడిగా పని చేస్తానంటూ బాండ్ పేపర్ పోటీ చేసే అభ్యర్థులు ఆ బాండ్ పేపర్‌పై సంతకం చేయాల్సిందేనంటూ యువత కండీషన్ సిద్ధిపేట జిల్లా, నంగునూర్ మండలంలో వెలుగు చూసిన ఈ అరుదైన ఘటన

# యాదాద్రి భువనగిరి దారుణం!

**డ్యూటీ చేస్తున్న పోలీసుపైకి వేగంగా దూసుకెళ్లిన లారీ క్షణాల్లో విషాదం! రామన్నపేటలో వాహనాల తనిఖీ చేస్తుండగా గుర్తు తెలియని కంటైనర్ హెూంగార్డ్ ఉపేందర్ చారి పైకి దూసుకెళ్లిన కంటైనర్ లారీ.**




**యాదాద్రి భువనగిరి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

టైర్ల కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు... తనతో ఉన్న కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించి చిట్యాల వద్ద వాహనాన్ని పట్టుకున్నారు.. ఉపేందర్ ఒ కర్తవ్యనిష్ఠుడు, ప్రజల సేవలో అంకితభావంతో పనిచేసేవాడు... ఒక ఆరేళ్ల కుమార్తె, నలుగురేళ్ల కుమారుడిని విడిచి కన్నుమూశాడు... పోలీస్ వర్గాల్లో దుఃఖ వాతావరణం, సహచరుల కళ్లల్లో నిండు దుఃఖం. కర్తవ్యానికి ప్రాణం అర్పించిన వీరుడికి చివరి సలాం

# తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వానికి ఎదురుదె బ్బ తగిలింది. తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.బి జీవో నంబర్ 9పై హైకోర్టు స్టే విధించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో విచారణలో భాగంగా ఏజీ సుదర్శన్‌రెడ్డి తన వాదనలు వినిపిస్తూ.. ' 57.6 శాతం బీసీ జనాభా ఉందని సర్వేలో తేలింది. బీసీల సంఖ్యపై ఎలాంటి అభ్యంతరం లేనప్పుడు పిటిషనర్లకు రిపోర్ట్ ఎందుకు?, బిల్లుపై ఒక్క పార్టీ కూడా అభ్యంతరం తెలపలేదు. గవర్నర్ గడువులోగా ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుంది. తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైందని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లిన ఏజీ సుదర్శన్ రెడ్డి. నోటిఫికేషన్ విడుదలయ్యాక కోర్టులు జోక్యం చేసుకోలేవు. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణాను అనుసరిస్తూ కులం వివరాలను జనగణనలోకి తీసుకోనుంది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వేరు.. లోకల్ బాడీ ఎన్నికల రిజర్వేషన్లు వేరు. ఇందిరా సహానీ కేసు విద్య, ఉద్యోగాలకు సంబంధించినది. మేం రాజకీయ రిజర్వేషన్ల కోసమే జీవో తెచ్చాం' అని వివరించారు.

# పలు పార్టీల నుండి భాజపాలో చేరిన గుండాయిపేట్ మరియు కుకుడా నాయకులు



**కాగజ్ నగర్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈ రోజు కౌటాల మండలం గుండాయిపేట్ మరియు బెజ్జూర్ మండలం కుకుడా గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి పని చేయాలని తెలిపారు.

# గుడ్‌న్యూస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు!

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇన్ఫోసిస్ సంయుక్తంగా 'ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్' కార్యక్రమాన్ని ప్రారంభించాయి.**



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 9 ప్రభుత్వ పాఠశాలల్లో 6-9 తరగతి విద్యార్థుల కు ఉచిత ట్యాబ్‌లు పంపిణీ చేసి, వారిలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యం. డిజిటల్ పాఠ్యాంశాల తో, విద్యార్థులు తమ అభ్యసనాన్ని మెరుగుపరుచుకుం మంగళగిరి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ముందుగా ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నారు. ఇది మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం అని తెలిసిందే. రాష్ట్రంలోని 6 నుంచి 9 తరగతుల విద్యార్థుల కోసం ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష కలిసి ట్యాబ్ కంటెంట్‌ను రూపొందించాయి. గణితం, సైన్స్, ఆంగ్లం, జీవన నైపుణ్యాలు వంటి సబ్జెక్టులను బోధించడానికి ఈ ట్యాబ్‌లను ఉపయోగిస్తారు. ఇన్ఫోసిస్ సంస్థ ప్రత్యేక ప్లాట్‌ఫాం ద్వారా ట్యాబ్‌ల వినియోగాన్ని పర్యవేక్షిస్తూ, నెలవారీ నివేదికలను ప్రభుత్వానికి అందిస్తుంది. ప్రతి విద్యార్థి రోజుకు కనీసం ఒక గంట, ప్రతి పాఠశాల నాలుగు గంటలు ట్యాబ్‌లను వాడేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అంతేకాదు ఉత్తమ ఫలితాలు

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గా నవీన్ యాదవ్?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 09**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, పేరును ఏఐసీసీ బుధవారం రాత్రి ప్రకటించింది ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్,ఒక ప్రకటన విడుదల చేశారు. మొత్తం నలుగురు అభ్యర్థుల పేర్లను ఏఐసీసీ కి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సిఫార్సు చేయగా నవీన్ పేరును ఎంపిక చేసింది.... రాష్ట్రంలో జూబ్లీహిల్స్? ఉపఎన్నిక పోరు రసవత్తరంగా మారనుంది. ఇప్పటికే బీఆర్?ఎస్? అభ్యర్థిని ప్రకటించగా, ఇప్పుడు అధికార కాంగ్రెస్? పార్టీ అభ్యర్థి నవీన్? యాదవ్? పేరును ఏఐసీసీ బుధవారం రాత్రి ప్రకటించింది. మాజీ ఎంపీలు అంజన్ కుమార్ యాదవ్, అజారుద్దీన్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ వంటి వారు గట్టిగా ప్రయత్నాలు చేసినప్పటికీ యువకుడైన నవీన్ వైపే అధిష్ఠానం మొగ్గు చూపింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా స్థానిక యువ నాయకుడు నవీన్ యాదవ్ పేరును ప్రకటించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గానికి చెందిన స్థానిక నేతగా, అన్ని వర్గాలకు సుపరిచితుడిగా నవీన్ యాదవ్‌కు మంచి గుర్తింపు ఉంది. యాదవ సామాజిక వర్గానికి చెందిన నవీన్‌కు బీసీ వర్గాల్లో మంచి పట్టుంది. నియోజ కవర్గంలో మెజారిటీ ఉన్న ముస్లిం మైనారిటీ వర్గాలు కూడా ఆయనను తమ వాడిగా భావిస్తుండటం కలిసొచ్చే అంశం. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించగానే, వివిధ వర్గాల ప్రజలు ఆయనకు మద్దతు తెలుపుతున్నా యి. జూబ్లీహిల్స్ నియోజ కవర్గం నుంచి ఆయన కచ్చితంగా విజయం సాధిస్తారని, ఈ ప్రాంత అభివృద్ధికి మరింతగా పాటుపడతారని పేర్కొంటున్నారు.

# కాకినాడ : ఉప్పాడ మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 9 ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించాం.. చేపల వేటను కొనసాగిస్తూ ఉప్పాడలో 7,193 మత్స్యకారుల కుటుంబాలు ఆధారపడ్డాయి. వేట నిషేద సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నాం.. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలంగా ఉంది.. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉంది. ఉప్పాడ సీ




ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మాట ఇస్తున్నా.. ఉప్పాడ-కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించాం : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధం నారా లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చించుకుని మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు అంతర్ జిల్లా బదిలీల ఉపాధ్యాయులు, భాషా పండితులతో మంత్రి సమావేశమయ్యారు. టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను (మ్యూచువల్, స్పౌజ్) విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న భాషా పండితుల సమస్యను పరిష్కరించడం పట్ల మంత్రి నారా లోకేష్ ను ప్రత్యేకంగా కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తిచేశాం. వచ్చే నాలుగేళ్ల పాటు ఫలితాలపైనే దృష్టిసారిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా విద్యార్థులను డ్రాప్ బాక్స్ లో పెట్టి దొంగలెక్కలు చూపబోం. పారదర్శకంగా వ్యవహరిస్తాం. విద్యాశాఖను ఛాలెంజింగ్ గా తీసుకున్నాం. ఏపీలో విద్యావ్యవస్థను నెం.గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం. ఇందుకు ఉపాధ్యాయుల సహకారం కావాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించాలి. అభ్యసన ఫలితాల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. దీనిని అధిగమించేందుకు కృషిచేస్తున్నాం. 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశాం. ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాం. విద్యావ్యవస్థలో మార్పునకు మీ అందరి సహకారం కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# బ్యాంకు లావాదేవీలకు వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ శివశంకర్.

**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ బ్యాంకుల వద్ద నారాయణపేట సీఐ శివశంకర్ , ఎస్ఐ వెంకటేశ్వర్లు లు కలిసి బ్యాంక్ ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించి, బ్యాంక్ కస్టమర్లకు పలు భద్రత పరమైన సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ "బ్యాంక్లో డబ్బు జమ, డ్రా చేసుకునే సమయంలో అపరిచితుల సహాయం తీసుకోవద్దు. మీ వ్యక్తిగత వివరాలు, ఓటీపీ ఎటిఎం పిన్ నంబర్లు ఎవరికీ చెప్పొద్దు అని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు బ్యాంక్ సిబ్బందికి సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా నిర్ధారించుకోవాలని, బ్యాంకుల వద్ద సెక్యూరిటీ భద్రతా గార్డులు అప్రమత్తంగా ఉండాలని, అందర్నీ నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలు, బ్యాంక్ మోసాల పట్ల



అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సీఐ ప్రజలను కోరారు.

# జగన్ గీత దాటితే క్రిమినల్ చర్యలే




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

పోలీసులు నిర్దేశించిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో వెళ్లడం, వాహనశ్రేణిని దారిలో ఎక్కువసార్లు ఆపడం, భారీ జన సమీకరణ వంటివి చేస్తే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటనకు ఇచ్చిన అనుమతి దానంతట అదే రద్దవుతుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు.

# తుపాకీతో కాల్చుకొని సీనియర్ ఐపీఎస్ ఆత్మహత్య




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

హర్యానా రాజధాని చండీగఢ్‌లో చోటు చేసుకున్న విషాద ఘటన హర్యానా కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి వై. పురాణ్ కుమార్.. మంగళవారం తన ఇంట్లోనే తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహం ఆస్పత్రికి తరలింపు ఆత్మహత్యకు వ్యక్తిగత కారణాలా? లేక మరేదైనా ఉందా? అనే కోణంలో దర్యాప్తు.. ఫోన్, పలు వస్తువులని పరిశీలిస్తున్న పోలీసులు మరో విషయం.. నిజాయితీ, నిబద్ధత గల అధికారిగా పురాణ్‌కు మంచి పేరు.. దీంతో ఆయన మరణంపై అనుమానాలు


# రాష్ట్రంలో 5 యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్స్ నియామకం




**విజయనగరం నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

రాష్ట్రంలోని ఐదు విశ్వవిద్యాలయాలకు ఉప కులపతులను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య నాగార్జున వర్సిటీ వీసీగా – వెంకట సత్యనారాయణ రాజు సమంతపుడి, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం వీసీగా – తాతా నర్సింగరావు. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ వీసీగా – బి.జయరామిరెడ్డి. జేఎన్టీయూ (విజయనగరం) వీసీగా – వి.వెంకటసుబ్బారావు. యోగి వేమన విశ్వవిద్యాలయం (కడప) వీసీగా – రాజశేఖర్ బెల్లంకొండ నియమితులయ్యారు.

# నేడు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్.




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

రెండు విడతల్లో జరగనున్న ఎం.పి.టి.సి ఎన్నికలు. మొదటి విడత ఎం.పీ.టి సి జడ్పీటీసీ ఎన్నికలకు నేడు నోటిఫికేషన్. నేటి నుంచి ఈనెల 11 వరకు నామినేషన్ల స్వీకరణ. ఈనెల 12న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 15 వరకు గడువు. ఈనెల 23న మొదటి విడత , ఎంపీ.పి. టి.సి.జడ్పీటీసీ ఎన్నికలు. నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు.

# ఎస్‌సి కౌన్సెలింగ్‌లో గందరగోళం

గుంటూరు :**నివాస్ న్యూస్ ప్రతినిధి** డిఎస్‌సి ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు పాఠశాలలో పోస్టింగ్‌లు ఇచ్చేందుకు చేపట్టిన కౌన్సెలింగ్ గందరగోళంగా మారింది. ఉపాధ్యాయులుగా ఎంపిక వారికి శిక్షణ పొందుతున్న కేంద్రాల్లోనే గురు, శుక్రవారాల్లో కౌన్సెలింగ్ నిర్వహించి శుక్రవారం రాత్రి కల్లా అభ్యర్థులందరికీ అప్పాయింట్‌మెంట్ ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా అనుకున్న నిర్ణయించిన విధంగా గురువారం ఉదయం 10 గంటలకు అన్ని పోస్టులకు వెబ్ ఆప్షన్‌లు నమోదు కాలేదు. టిజిటి, పిజిటిలకు వెబ్ ఆప్షన్‌ల నమోదు ప్రక్రియ నమోదులో కూడా బాగా జాప్యమైంది. వెబ్ ఆప్షన్‌ల నమోదులో కొంతమంది అభ్యర్థులు తడబడ్డారు. తొలుత వారికి కోరుకున్న ప్రదేశంలో ఉద్యోగం వస్తుందని ఆశించారు. కానీ ఆయా ప్రాంతాల్లో అధికారులు ఖాళీలు చూపలేదు. దీంతో తొలిరోజు పాక్షికంగా వెబ్ ఆప్షన్‌ల నమోదయ్యాయి. కొన్ని ఖాళీలనే చూపుతున్నారంటున్న అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. టిజిటి, పిజిటి, స్కూల్ అసిస్టెంట్లకు వెబ్ ఆప్షన్‌లను ప్రకటించారు.

# పార్టీ పరంగా బీసీలకు 42.శాతం రిజర్వేషన్లు

## మంత్రివర్యులు..వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. తెలంగాణ.ప్రభుత్వం 42% రిజర్వేషన్లు ఇవ్వాలని చూస్తే బీసీల నోటి కాడ ముద్ద లాక్కుంటున్నారని మంత్రి వాకిటి శ్రీహరి మండిపడ్డారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా బీసీలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్లు హైకోర్టు వద్ద మాట్లాడారు. పార్టీ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో వెనక్కి పోయేదేలేదని మంత్రి స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్, బీజేపీ కుమ్మక్కు వల్లే హెచ్ సి స్టే విధించిందని మంత్రి జూపల్లి ఆరోపించారు.

# ఇల్లందు సబ్ డివిజన్ గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆఫీస్ లో సమీక్ష నిర్వహించిన ఐటిడీఏ ఈఈ టి.మధుకర్



**నివాస్ న్యూస్ ఇల్లందు ఇల్లందు, అక్టోబర్ 9:**

ఇల్లందు మండలంలోని గిరిజన ఇంజనీరింగ్ శాఖ సూదిమల్ల కార్యాలయాన్ని కొత్తగా వచ్చిన ఐటిడీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన సంక్షేమ ప్రగతి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలం ముగిసిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేసి, గిరిజనులకు సకాలంలో సౌకర్యాలు అందించాలని ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రాజు కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు ప్రతి పనిని రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కాంట్రాక్టర్లకు సూచనలు ఇవ్వాలని సూచించారు. పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నెలా ప్రగతి నివేదికపై టెలీకాన్ఫరెన్స్ లేదా జూమ్ మీటింగ్ నిర్వహించనున్నట్లు ఐటిడీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. అనంతరం ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ రాజు ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నూతన బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఈ.ఈ మధుకర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు హిమజ, శ్రీకాంత్, మహేందర్, విజయ్, టెక్నికల్ అసిస్టెంట్ హర్యా, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడకల గదులలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

- డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయాలి
- దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి
- మున్సిపల్ కార్యాలయంలో సిపిఎం వినతి పత్రం



**అమీన్పూర్: అక్టోబర్ 9 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రెండు పడకల గదుల అపార్ట్మెంట్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ రెవిన్యూ, శానిటేషన్ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ రెండు పడకల గదిలో నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డ్రైనేజీ వ్యవస్థ కుండిపోవడంతో విపరీతమైన దోమలు, దుర్వాసన రావడంతో ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆశ ఆశా వర్కర్ ని ఏఎన్ఎం ను నియమించాలని డిమాండ్ చేశారు. డ్రైవింగ్ వ్యవస్థను క్లీన్ చేయాలని అపార్ట్మెంట్ నుండి బయటకు పోయేటువంటి కాలువల పూడిక తీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజేష్,ధనరాజు, ఎండి గౌస్,సతీష్,షకిర్ ఖాన్,హరీష్. తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామా :చల్లా ధర్మారెడ్డి



వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి 09 అక్టోబర్ 2025 స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42 శాతం రిజర్వేషన్లు అంటూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసంచేస్తున్నదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.మాయ మాటలు చెప్పి గతంలో బిసిలను మోసం చేసి గద్దెనెక్కింది ఈ కాంగ్రెస్.ఇప్పుడు కూడా అదే మోసంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో లభిపొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి.ఈ నోటిఫికేషన్ వల్ల ఇప్పటికే గ్రామాలలో ఆశావాహులు ఖర్చులపాలయ్యారు వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.420 హామీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొట్లాడాలి, అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలి.ఢిల్లీ వేదికగా జరగాల్సిన పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి గల్లీలో చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని,వారి చేతుల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అన్నారు.

# అమరావతి నకిలీ మద్యం అంశాన్ని ప్రతిపక్షం రాజకీయం చేయడం దారుణం.




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

ఐదు ప్రాంతాల్లో ల్యాబ్‌లు ఏర్పాటుచేసి మద్యం నాణ్యత పరీక్షిస్తున్నాం.. శవయాత్రతో రాజకీయం ప్రారంభించిన నాయకుడు జగన్. ఫేక్ ప్రచారాలతో ప్రజల్లో భయభ్రాంతులు సృష్టించాలని జగన్ యత్నం.. నకిలీ మద్యంపై విష ప్రచారానికి జగన్ పూనుకున్నారు. ఏ కారణంతో చనిపోయినా నకిలీ మద్యంతో ముడిపెట్టి ప్రచారం చేస్తున్నారు.. నకిలీ మద్యంపై సొంత మీడియాలో జగన్ విష ప్రచారం. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు కథనాలను సహించం.. తప్పుడు కథనాలపై విచారణ జరిపించి నిజానిజాలను నిగ్గుతేలుస్తాం. తప్పుడు కథనాలపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది.. ఆధారాలు లేకుండా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం. తప్పుడు కథనాలు రాసినవారు విచారణ ఎదుర్కోవాలి : మంత్రి కొల్లు రవీంద్ర

# 30 రోజుల్లోగా పరిష్కరించనట్టయితే ఆమోదించినట్టే!

## భూ వినియోగ మార్పిడి ఆర్జీలపై ప్రభుత్వం నిర్ణయం

## నాలా రద్దు దరిమిలా కొత్త మార్గదర్శకాలు జారీ

**అమరావతి, నివాస్ న్యూస్**



అక్టోబరు9 భూ వినియోగ మార్పిడి ధరఖాస్తులను 30 రోజుల్లో పరిష్కరించ నట్టయితే, వాటిని ఆమోదించినట్టుగానే పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. భూమి వినియోగ మార్పిడి కోసం చేసిన దరఖాస్తులపై ఎక్స్టెండెడ్ డెవలప్మెంట్ పర్మిట్ (ఈ డి పి) అనుమతులపై కొత్త విధానంపై బుధవారం మార్గదర్శకాలు జారీ చేసింది. భూ వినియోగ మార్పిడి కోసం కూడా పట్టణ స్థానిక సంస్థల పరిధిలో కొత్త భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులిచ్చే డెవలప్మెంట్ పర్మిట్ విధానమేనని జీఎంఎస్ ద్వారా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇకపై 4% అప్లికేషన్ ఫీ చెల్లించి, అభ్యర్థులు దరఖాస్తు చేయవచ్చని పేర్కొంది. భూమి వినియోగ మార్పిడి దరఖాస్తు మంజూరైన తర్వాత, మొత్తం రుసుములో 85% అనగా పర్మిట్ ఫీజు, నగర పాలక సంస్థలు, నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీలకు, మిగిలిన 15% పట్టణాభివృద్ధి సంస్థలకు కేటాయించనుంది. నాలా రద్దుకు ముందు భూ వినియోగ మార్పిడి కోసం ప్రజల నుంచి వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. 2025 జనవరి 3 నుండి మున్ముందు నాలా రద్దు స్థానంలో ప్రభుత్వ 85:15 నిష్పత్తిలో జీఎంఏల ద్వారా రెవెన్యూ విభాగం అమలు చేయనుంది. చట్టం రద్దు తరువాత, గవర్నర్ ఆమోదం పొందిన తరుణంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను కొత్త విధానంలో పరిష్కరించనున్నట్లు తెలిపింది. దరఖాస్తుదారులు సమయానికి సమర్పణపై ప్రభావంగా ఎలక్ట్రానిక్ కమిటీ ఏర్పాటు చేయనుంది. పట్టణ శాక కమిషనర్ ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ సభ్య కార్యదర్శిగా, అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, రెవెన్యూ శాక అధికారి సభ్యులుగా వ్యవహరించనున్నారు. దరఖాస్తు పరిష్కరించిన 30 రోజుల్లోగా ఎడిపి ఆమోద అధికారులైన ప్రజల అనుమతికమిటీకి ఆమోదయోగ్యమవుతుంది.


# చెత్త నుండి విద్యుదుత్పత్తి కోసం జిందాల్, ఆంటోనీలారాతో ఒప్పందం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అమరావతి బ్యూరో : చెత్త నుండి విద్యుదుత్పత్తి చేసే ప్రాజెక్టులను సైతం రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టింది. ఈ మేరకు ప్రభుత్వానికి జిందాల్, ఆంటోనీలారా సంస్థలకు మధ్య ఒప్పందం కుదిరింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ ఈ తరహా ప్లాంట్లు ఏర్పాటు చేయడం దేశంలో ఇదే తొలిసారి అని తెలిపారు. కర్నూలు, కడపలో ప్లాంట్ల ఏర్పాటుకు ఆంటోనీలారా సంస్థతోనూ, నెల్లూరు, కాకినాడ ప్లాంట్ల ఏర్పాటుకు జిందాల్‌తోనూ ఒప్పందాలు చేసుకున్నట్లు ఆయన చెప్పారు. నెల్లూరులో 12 మెగావాట్లు, కడప, కర్నూలు, కాకినాడలో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేసేలా ప్లాంట్లు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 18 నెలల నుండి 24 నెలల్లోపు ప్లాంట్ల ఏర్పాటు పూర్తవుతుందని పేర్కొన్నారు.

# తెలంగాణలో స్థానిక సంస్థల నోటిఫికేషన్ నిలిపివేసిన ఎన్నికల సంఘం....


TELANGANA STATE ELECTION COMMISSION
1st Floor, DTCP Building, Opp: PTI Building, A.C. Guards, Hyderabad – 500 004.

PRESS NOTE

DATE: 09.10.2025

The State Election Commission will abide by the directions issued today by the Hon'ble High Court.

Secretary

**నివాస్ న్యూస్ హైదరాబాద్**

గత నెల 29న ఇచ్చిన ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌ను తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు నిలిపివేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్నట్లూ అధికారికంగా గెజిట్ విడుదల చేసారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్లపై స్టే విధించిన హైకోర్టు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై ముగిసిన విచారణ జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు తరువాత రిప్లైస్ దాఖలు చేసేందుకు పిటిషనర్లకు 2 వరాల సమయం ఇచ్చిన న్యాయమూర్తి.

# ఇళ్లు కట్టుకున్నా ఉండలేని దుస్థితి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



చిలకలూరిపేట : ఇళ్లస్థలం లేని పేదలకు రెండు సెంట్లు ఇస్తామనే ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం ఇప్పటికీ నెరవేర్చలేదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అన్నారు. పట్టణంలోని పలు పేదల నివాసాలను సిపిఎం నాయకులు గురువారం సందర్శించారు. స్థానిక పసుమర్రు వద్ద గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన స్థలాల్లో గుడారాలేసుకుని నివాసం ఉంటూ, గంగిరెద్దులను ఆడించడం ద్వారా జీవనం సాగిస్తున్న ఏడు కుటుంబాలతో నాయకులు మాట్లాడారు. తమకు స్థలాలిస్తామని చెప్పి అధికార పార్టీ నాయకులు జగనన్న కాలనీ పక్క స్థలాల్లో ఉండాలన్నారని నివాసితులు చెప్పారు. దోమల వల్ల నిద్రలేని రాత్రిళు గడుపుతున్నామని, ఎప్పుడు ఈ పురుగు, పుట్ర వస్తుందో భయంగా గడుపుతున్నామని వారు ఆవేదనతో చెప్పారు. తమలో చాలామంది రోగాలబారిన పడ్డారని, వృద్ధులు, వితంతువులకు పింఛను కూడా రావదం లేదని తెలిపారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ ఉన్న స్థలాన్ని రెండు సెంట్లుగా విడగొట్టి వీరికి పట్టాలివ్వడంతోపాటు ఇళ్లనూ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరికి వసతులు కల్పించాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. దీనిపై స్థానిక తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు విన్నవిస్తామని చెప్పారు. జగనన్న కాలనీలో సగానికి పైగా ఇళ్ళ నిర్మాణం పూర్తయినా నివాసం ఉండలేని దుస్థితి నెలకొందని, కాంట్రాక్టర్‌కు ఇచ్చి కట్టించిన ఇళ్లపై శ్లాబు నుండి నీరు కారుతున్నట్లు స్థానికులు చెబుతున్నారని అన్నారు. తాగునీటి సదుపాయమూ లేదన్నారు. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.కోట్లతో భూములు కొన్న గత ప్రభుత్వం లబ్ధిదారుల్లో ఒక్కొక్కరికి రూ.1.8 లక్షలే ఇంటి నిర్మాణం కోసం ఇవ్వడంతో అవి చాలక లబ్ధిదార్లు మరో రూ.2-4 లక్షలు ఖర్చుతో ఇంటి నిర్మాణం చేసుకున్నారని, ఇళ్లు నిర్మించుకోకుంటే స్థలాలు వెనక్కు తీసుకుంటామని అప్పట్లో ప్రభుత్వం చెప్పడంతో చాలామంది అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నారని తెలిపారు. అయినా ఈ ప్రాంతంలో మౌలిక వసతులు లేని కారణంగా ఇక్కడ నివాసం ఉండలేకపోతున్నారని తెలిపారు. ఇక్కడున్న ఖాళీస్థలాలతోపాటు రహదారుల్లోనూ ముళ్లచెట్లు పెరిగాయని, విద్యుత్ స్తంభాలున్నా లైట్లు లేకపోవడంతో రాత్రిళ్లు రాకపోకలు, సంచారం కష్టమైందని తెలిపారు. పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నా కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఈ ప్రాంతాలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి మౌలిక సదుపాయాలు సత్వరం కల్పించాలని, ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయించి ప్రజల నివాసానికి వీలు కల్పించాలని కోరారు. కొత్తగా నిర్మించే ఇళ్లకు రూ.6 లక్షలు కేటాయించాలన్నారు. పరిశీలనలో సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నగదు కోసం స్నేహితుడే నరికి, ముక్కలు చేసి పడేశాడు




**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. సెప్టెంబర్ 15న హైదరాబాద్కు వెళ్తున్నానని చెప్పి బయలుదేరిన వెంకటేశ్వర్లు(38) అదృశ్యమైన కేసులో ఆయన స్నేహితుడు అశోక్ ప్రధాన నిందితుడిగా తేలాడు. వెంకటేశ్వర్లు వద్ద ఉన్న నగదు కోసమే ఈ హత్యకు ప్లాన్ చేశాడు. సెప్టెంబర్ 16న వెంకటేశ్వర్లును తన రూమ్కు పిలిపించి నిద్రిస్తున్న సమయంలో ముక్కలుగా నరికాడు. ఆ తర్వాత శరీరం భాగాలను బైక్పై ఖమ్మం శివారు ప్రాంతాల్లో పడేశాడు.

# 25, 26 తేదీల్లో సిఐటియు పల్నాడు జిల్లా మహాసభ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పిడుగురాళ్ల : సిఐటియు పల్నాడు జిల్లా 3వ మహాసభను పట్టణంలో ఈనెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాశక్తి నగర్‌లోని కన్నెగంటి హనుమంతు భవన్‌లో డి.శాంతమణి అధ్యక్షతన గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. నాయకులు జి.విజరుకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల ప్రమాదాన్ని వివరించారు. స్కీమ్ వర్కర్లకు గ్రాడ్యుటీ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా ఇవ్వడం లేదని, గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం సిద్ధమండం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, జిల్లా మహాసభలో దీనిపై కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ పారిశ్రామిక కేంద్రమైన పిడుగురాళ్ల పట్టణంలో నిర్వహించే మహాసభకు ఎంతో ప్రాధాన్యముందన్నారు. సున్నంబట్టీలు, క్వారీలు, మిల్లుల్లో కార్మికులకు పని భద్రత లేక ప్రమాదపు అంచుల్లో పని చేస్తున్నారని, ఏదైనా జరిగితే పట్టించుకునేవారే లేరని, కనీస సదుపాయాలకూ కార్మికులు నోచలేదని అన్నారు. స్కీమ్ వర్కర్లపై వేధింపులు ఆపి కనీస వేతనం రూ.26 వేలు అమలు, మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని కోరారు. వీటి సాధన కోసం ఉద్యమించేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి సిఐటియు జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని, అన్ని రంగాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వినింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా తెలగపల్లి శ్రీనివాసరావు, సభ్యులుగా డి.శాంతమని, టి.అక్కమ్మ, రమణ, కంప సాగర్‌బాబు, మణికంఠ, శేషుదాసు, మద్దిరాల నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

# నేటి నుండి బోధనేతర పనుల బహిష్కరణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పల్నాడు జిల్లా : విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం మినహా ఇతర బోధనేతర పనులను శుక్రవారం నుండి ఉపాధ్యాయులం బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో నాయకులు తెలిపారు. ఈ మేరకు వినతిపత్రాన్ని డిఇఒ చంద్రకళకు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో పల్నాడు జిల్లా డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎం.మోహన్ రావు మాట్లాడుతూ బోధనేతర పనులు చేయకూడదని ఈనెల 7న విజయవాడలో జరిగిన 'పోరుబాట' కార్యక్రమంలో ఫ్యాప్టో పిలుపునిచ్చిందని చెప్పారు. వివిధ రకాల సమాచారాన్ని సేకరించే యాప్‌లో నమోదు వంటి పనులు ఇకపై చేయబోమన్నారు. యాప్‌ల భారంతో ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతూ బోధనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేక పోతున్నారని, సామాజిక బాధ్యతగానే యాప్‌ను బహిష్కరిస్తున్నామని అన్నారు. దీనిద్వారా బోధన ప్రమాణాలు మరింత మెరుగుపడుతుందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధనకు ఉపాధ్యాయులం కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఉస్మాన్, చంద్రజిత్ యాదవ్, కె.శ్రీనివాసరెడ్డి, టి.వెంకటేశ్వర్లు, కరిముల్లా, భీష్మారావు, కె.వీరాంజనేయులు, ఏడుకొండలు, రామయ్య, నాగేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిలకలూరిపేట : ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి తప్పించాలనే ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫ్యాప్టో నాయకులు గురువారం ఎంఇఒ వివిఎస్ చంద్రకళకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో పట్టణ అధ్యక్షులు ఎం.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యా యులను బోధనకే పరిమితం చేయాలని, అన్ని రకాల యాప్‌లను రద్దు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని కోరారు. మూల్యాంకన పుస్తకాలు రద్దు చేయాలని, గూగుల్ షీట్స్ నింపడం, విద్యాశక్తి, జీఎస్టీ, ఇతర సీజనల్ ప్రచారాలను ఉపాధ్యాయులపై రుద్దడం అన్యాయమ న్నారు. మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకోవాలని, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై ప్రభుత్వ పాఠశాల విద్య బలోపేతానికి, విద్యారంగం పరిరక్షనకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో వి.జయప్రకాష్, షేక్ మస్తాన్‌వలి, వి.రమణ నాయక్, అనిల్, పి.శ్రీనివాసరావు ఉన్నారు.

రాజుపాలెం : ఉపాధ్యాయులకు బోధనేతర పనులను మినహాయించాలని కోరుతూ ఎంఇఒ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు కె.రవికుమార్ మాట్లాడుతూ బోధనేతర పనులు, యాప్‌లను బహిష్కరి స్తున్నట్లు చెప్పారు. నాయకులు బి.ఫణికుమార్, కె.పురు షోత్తం, హేమకిరణ్, బాలాజీ నాయక్, సంపత్, శ్రీనివా సరావు, తులసి, సురేఖ, కుదిషియ, శ్రీదేవి పాల్గొన్నారు.

# ఏపీలో 25 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

పలువురు డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్ల బదిలీ. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కే.వి.ఎన్ చంద్రశేఖర్‌బాబు. వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా మంజీర్ జిలానీ సమూన్. ఏ.పీ. సెక్రటరీగా పి.రవి శుభాష్.

# పేర్లు లేని ఓటర్ల అప్పీలుకు సహకారం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : బీహార్ తుది ఓటర్ల జాబితా నుండి తొలగించబడిన ఓటర్లు భారత ఎన్నికల కమిషన్ వద్ద అప్పీల్ చేసుకోవడం కోసం వారికి అవసరమైన సాయాన్ని అందించాల్సిందిగా బీహార్ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ (బిఎస్ఎల్ఎస్ఎ)ను సుప్రీంకోర్టు గురువారం కోరింది. ఈ మేరకు జిల్లా స్థాయి సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించింది. బీహార్ ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ ముగిసిన తర్వాత తుది జాబితాలో తొలగించబడిన ఓటర్లు చేసుకునే అప్పీళ్లపై నిర్దిష్ట కాలపరిమితిలో సవివరమైన, సహేతుకమైన ఆదేశాలు జారీ చేసే అంశాన్ని తదుపరి విచారణా తేదీన నిర్ణయిస్తామని సుప్రీం పేర్కొంది. ఇసి ప్రక్రియను సవాలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపే సమయంలో ఈ అంశం కూడా పరిశీలించబడుతుందని సుప్రీం కోర్టు తెలిపింది. ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు ఇసి వద్ద తమ అప్పీళ్లను నమోదు చేయడానికి పారా లీగల్ వలంటీర్లు సాయపడతారని, వీరిని జిల్లా స్థాయి లీగల్ సర్వీస్ అథారిటీ పంపించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చిలతో కూడిన బెంచ్ పేర్కొంది. తొలగించబడిన 3.66 లక్షల మంది ఓటర్ల జాబితాను చదివేందుకు వీలుగా (మెషిన్ రీడబుల్ ఫార్మాట్‌లో) అందించడానికి ఇసి తిరస్కరించడాన్ని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ విమర్శించారు. ఇసి పారదర్శకతను ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణలకు యోచిస్తున్న నేపథ్యంలో బీహార్‌లో జరిగిన అనుభవాల నుండి గుణపాఠం నేర్చుకోవాలని ఎన్నికల కమిషన్‌కు జస్టిస్ కాంత్ సూచించారు. అధికారులు వారేం చేస్తున్నారో తెలుసుకుంటారని కోర్టు భావిస్తోందని వ్యాఖ్యానిస్తూ దీనిపై విచారణను ముగించింది. దీనిపై తదుపరి విచారణను 16వ తేదీకి వాయిదా వేసింది.

ఎఐ దుర్వినియోగం వద్దు : ఇసి

బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావటంతో ఎన్నికల సంఘం (ఇసి) రాజకీయ పార్టీలను హెచ్చరించింది. డీప్‌ఫేక్‌లను సృష్టించటానికి, నకిలీ సమాచార వ్యాప్తికి కృత్రిమ మేథ (ఎఐ)ను దుర్వినియోగం చేయద్దని వివరించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది.

# గుంటూరులో భారీ నకిలీ సిగరెట్స్ కలకలం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 9**

అనపూర్ణ కాంప్లెక్స్‌లోని షాప్ నంబర్ 106లో అక్రమంగా నిల్వ ఉంచిన 97 లక్షల విలువైన కల్తీ సిగరెట్లను ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. సమాచారం మేరకు సోదాలు నిర్వహించిన అధికారులు, సిగరెట్లను నిల్వ చేసిన గోదామును సీజ్ చేశారు. ఈ నకిలీ సిగరెట్లు ప్రముఖ బ్రాండ్ల పేర్లతో మార్కెట్‌లోకి వెళ్లేలా సిద్ధం చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అక్రమ సిగరెట్ వ్యాపారంపై ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

# చోరీ కేసుల్లో దంపతుల అరెస్టు



గుంటూరు జిల్లా ప్రతినిధి : తాళాలు వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న కేసులో యువ దంపతులను కొల్లిపర పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ గుంటూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం వెల్లడించారు. ఎస్పీ కథనం ప్రకారం.. కొల్లిపరకు చెందిన 27 ఏళ్ల కటారి వెంకటేశ్వర్లు, అతని భార్య 24 ఏళ్ల తేజ నాగమణి కలిసి దాదాపు 13 ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారు. గత నెల 28న కొల్లిపర మండలం తూములూరుకు చెందిన మాటూరి మధుసూధనరావు కుటుంబం వేరే ఊరు వెళ్లింది. వారు తిరిగి రాగానే ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు గుర్తించి కొల్లిపర పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిసి కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేయగా కటారి వెంకటేశ్వర్లు చోరీలకు పాల్పడటాన్ని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. మధుసూధనరావు ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్లు వెంకటేశ్వర్లు ఒప్పుకోవడంతో పాటు, గతంలో కూడా కొల్లిపర మండలంలోని వివిధ గ్రామాల్లో 13 దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన సొత్తులో కొంత భాగం తన భార్యకు ఇవ్వగా ఆమె దాచినట్లు చెప్పడంతో ఇద్దర్నీ పోలీసులు అరెస్ట్ చేశారు. వెంకటేశ్వర్లు తన ద్విచక్ర వాహనంపై తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, ఇనుపరాడ్డుతో తలుపులు పగులగొట్టి ఆభరణాలు, నగదు లాంటి విలువైన వస్తువులను దొంగిలించేవాడు. నేరం చేసిన తర్వాత కూడా అదే ఊరిలో సాధారణంగా తిరుగుతూ ఎవరికి అనుమానం రాకుండా వ్యవహరించేవాడు. నిందితుడి నుండి వాహనంతోపాటు 173.19 గ్రాముల బంగారం, 226.36 గ్రాముల వెండి, రూ.2,15,000 నగదు, ఒక టీవీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పి జనార్ధనరావు ఆధ్వర్యంలో తెనాలి రూరల్ సిఐ ఉమేష్, కొల్లిపర ఎస్ఐ కోటేశ్వరరావు నిందితులను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన సిఐ, ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ రామకోటేశ్వరరావు, మురళీకృష్ణ, పోలీస్ కానిస్టేబుల్స్ కూర్మారావు, శివరామకృష్ణను ఎస్‌పి అభినందించి రివార్డులు అందించారు.